
# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ సంపుటి: 19 సంచిక : 34 శనివారం 05, అక్టోబర్ 2025 పేజీలు: 06 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com

# ప్రచారం.. వారమే!

## ఎంపీటీసీ, జెడ్పీటీసీల ప్రచారంపై రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు

- రాతపూర్వక అనుమతి లేకుండా లౌడ్ స్పీకర్లు వాడొద్దు
- సమావేశాలు, ర్యాలీల నిర్వహణకూ అనుమతి తప్పనిసరి
- కరపత్రాలు, పోస్టర్లు మొదలైన వాటి ముద్రణపైనా ఆంక్షలు
- స్నేహపూర్వక వాతావరణాన్ని దెబ్బతీసేలా వ్యవహరించొద్దు
- నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎన్నికల ప్రక్రియే ఆగిపోవచ్చని స్పష్టీకరణ

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఈ నెల 9న మండల, జిల్లా పరిషత్ తొలిదశ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానుంది. ప్రకటన వెలువడిన రోజు నుంచి మూడురోజుల్లో నామినేషన్ల దాఖలు ముగియనుంది. ఇక ఉపసంహరణలు పూర్తయ్యాక పోటీలో ఉన్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్థుల ఎన్నికల ప్రచారానికి వారం రోజుల

..మిగతా 2లో

# జానజాగృతి కీలక అడుగులు

- వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్టీ నేత లకావత్ రూప్ సింగ్‌కు బాధ్యతలు
- నియామకాల్లో సామాజిక న్యాయానికి పెద్దపీట అని కవిత వెల్లడి
- త్వరలో రాష్ట్రవ్యాప్త పర్యటనకు సిద్ధమవుతున్నట్లు ప్రకటన
- మహిళా జాగృతి జిల్లా అధ్యక్షులను కూడా నియమించిన కవిత



02



# హరీష్ రావు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు..

- టిమ్స్ హాస్పిటల్ పనులపై హరీష్ రావుపై ఆరోపణలు
- సూపర్ స్పెషాలిటీ సౌకర్యాలతో ఆస్పత్రుల నిర్మాణం వేగవంతం
- ఉస్మానియా, ఎంజిఎం ఆస్పత్రులపై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి
- జూబ్లీహిల్స్ ప్రజలు బీఆర్ఎస్ నేతలను పట్టించుకోరని ధీమా

06

# కోచింగ్ సెంటర్ల వ్యాపారం చూస్తే షాక్ అవ్వాల్సిందే..!

## దేశంలో రూ. 70 వేల కోట్లకు చేరిన కోచింగ్ సెంటర్ల వ్యాపారం

- 2028 నాటికి రూ. 1.38 లక్షల కోట్లకు పెరిగే అవకాశం
- ఇన్ఫినియం మార్కెట్ రీసెర్చ్ తాజా నివేదిక అంచనా
- 78%సెంటర్లలో కనీస ప్రమాణాల్లేవని గుర్తించిన కేంద్ర విద్యాశాఖ
- అయినా ఏటా రూ. లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న శిక్షణా కేంద్రాలు
- పోటీ పరీక్షల్లో వైఫల్యంతో మనోవేదనకు గురవుతున్న సగటు విద్యార్థులు
- ఏటా వేలల్లో ఆత్మహత్యలు చేసుకుంటున్నట్లు ఎన్‌సీఆర్‌బీ గణాంకాల వెల్లడి
- నష్ట నివారణకు కేంద్రం ప్రత్యేక కమిటీ వేసినా ఇంకా వెలువడని మార్గదర్శకాలు
- కోచింగ్ సెంటర్లను నియంత్రించాలని రాష్ట్రానికి ఉన్నత విద్యామండలి సిఫారు



**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

ఇంజనీరింగ్, మెడికల్, సివిల్స్, గ్రూప్స్, టోఫెల్.. ఇలా రంగం ఏదైనా, ఎలాంటి పోటీ పరీక్షకైనా శిక్షణ ఇచ్చేందుకు దేశవ్యాప్తంగా వెలిసిన కోచింగ్ సెంటర్లు ఏటా రూ. వేల కోట్ల వ్యాపారం సాగిస్తున్నట్లు ప్రముఖ మార్కెట్ రీసెర్చ్ సంస్థ ఇన్ఫినియం తాజా నివేదికలో పేర్కొంది. 2022 నాటికి దేశవ్యాప్తంగా రూ. 58 వేల కోట్లుగా ఉన్న కోచింగ్ సెంటర్ల వ్యాపారం.. ఈ ఏడాది నాటికి ఏకంగా రూ. 70 వేల కోట్లకు చేరిందని వెల్లడించింది. అలాగే 2028 నాటికి రూ. 1.38 లక్షల కోట్లకు చేరుతుందని

..మిగతా 2లో



# పెరగనున్న బస్ ఛార్జీలు..

- ఆర్డినరీ బస్సుల్లో 3వ స్టాప్ వరకు రూ. 5 పెంపు
- 4 స్టాపుల తర్వాత ఛార్జీ రూ. 10 పెంపు
- డీలక్స్, ఏసీ బస్సుల్లో మొదటి స్టాప్ వరకు రూ. 5, రెండో స్టాప్ నుంచి రూ.10 పెంచాలని నిర్ణయం

06

# ప్రాణం పోయినా అన్యాయం జరగనివ్వ..

- రైతుల భూనష్టం జరగకుండా చర్యలు
- లైన్ అలైన్మెంట్‌లో మార్పులు ఉండవు
- ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టుల షెడ్యూల్ మరియు రోడ్డు విస్తరణ
- ORR విక్రయంతో రాష్ట్రానికి లాభాలు

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం టెండర్ ప్రక్రియ ప్రారంభం కానుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. డిసెంబర్ లోపు టెండర్లు పూర్తి చేసి జనవరిలో పనులు ప్రారంభించేలా చేస్తామని చెప్పారు. శనివారం నాడు మంత్రి చిట్యాలలో మీడియాతో మాట్లాడుతూ.. 2017 18 లో ప్రధాని మోదీ ఉత్తర భాగం రీజినల్ రింగ్ రోడ్డు కు అంగీకరిస్తే..బిఆర్ఎస్ ప్రభుత్వం భూసేకరణ చేయకుండా

..మిగతా 3లో



# హరీష్ రావుకు ఓ అరుదైన వ్యాధి

- అబద్దాలను సిస్సంకోచంగా, నిసిగ్గుగా మాట్లాడుతున్నాడు
- టిమ్స్ ను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నాం
- 2014 నుంచి 2023 వరకు మోసపూరిత హామీలే
- ప్రశాంత్ కిషోర్ ప్రిపేయిడ్ రిచార్జ్
- టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి



06



# విండీస్‌పై టీమిండియా ఘన విజయం..

- ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో గెలిచిన శుభ్‌మన్ గిల్ సేన
- మూడు రోజే ముగిసిన అహ్మదాబాద్ టెస్ట్
- భారత్ ఇన్నింగ్స్‌లో కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్, జడేజాల సెంచరీలు
- రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి 7 వికెట్లు పడగొట్టిన మహమ్మద్ సిరాజ్

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టులో భారత జట్టు ఘన విజయం సాధించింది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌ను రెండున్నర రోజుల్లోనే ముగించి, ఇన్నింగ్స్ 140 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన

..మిగతా 2లో

# ఇక మాట్లాడుకోవడాలు లేవు... లొంగిపోవడమే!

- మావోయిస్టులతో చర్చలకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా లేవన్న అమిత్ షా
- లొంగిపోతారా లేక కూంబింగ్ ఎదుర్కొంటారా అంటూ వ్యాఖ్యలు
- నక్సలిజం నిర్మూలనకు 2026 మార్చి 31 డెడ్‌లైన్ అని వెల్లడి
- గ్రామాలను నక్సల్ ఫ్రీ చేస్తే కోటి రూపాయల అభివృద్ధి నిధులు
- గడిచిన నెలలోనే 500 మంది మావోయిస్టుల లొంగుబాటు



02



02

# రేవంత్ రెడ్డి మూర్ఖుడే

- ఒక టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో విమర్శలు గుప్పించిన కన్హయ్య కుమార్
- దొంగతనం చేసిన వారిని దొంగలు అంటారని వ్యాఖ్య
- తెలివి లేకుండా మాట్లాడే వారిని మూర్ఖుడు అంటారన్న కన్హయ్యకుమార్

# అమెరికాలో హైదరాబాద్ విద్యార్థి కాల్చివేత...

- అమెరికాలోని డల్లాస్‌లో తెలుగు విద్యార్థి దారుణ హత్య
- దుండగుల కాల్పుల్లో పోలే చంద్రశేఖర్ అనే యువకుడు మృతి
- బీడీఎస్ తర్వాత ఉన్నత విద్య కోసం అమెరికాకు వెళ్లిన వైనం
- మృతదేహాన్ని త్వరగా తరలించాలని ప్రభుత్వానికి హరీశ్ రావు విజ్ఞప్తి



02

# రేవంత్ రెడ్డి మూర్ఖుడే

- ఒక టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో విమర్శలు గుప్పించిన కన్హయ్య కుమార్
- దొంగతనం చేసిన వారిని దొంగలు అంటారని వ్యాఖ్య
- తెలివి లేకుండా మాట్లాడే వారిని మూర్ఖుడు అంటారన్న కన్హయ్యకుమార్



**ఖమ్మం,అక్టోబర్ 4 (ప్రజాస్వరం):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ కన్హయ్య కుమార్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి తమ పార్టీ ముఖ్యమంత్రి అయినప్పటికీ, ఆయన ఒక మూర్ఖుడని ఒక మీడియా ఛానల్‌కు ఇచ్చిన ముఖాముఖిలో విమర్శించారు. రేవంత్ రెడ్డి తెలివితక్కువగా మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. బీహార్ ప్రజలను కూలీలు అని వ్యాఖ్యానించడం సరికాదని కన్హయ్య కుమార్ అభిప్రాయపడ్డారు. దొంగతనం చేసిన వారిని దొంగలు అని, తెలివి లేకుండా మాట్లాడే వారిని మూర్ఖుడు అని అనడంలో తప్పేమీ లేదన్నారు. రేవంత్ రెడ్డి తమ పార్టీ ముఖ్యమంత్రి అయినా తాను భయపడనని, ఆయన మూర్ఖుడే అని కుండబద్దలు కొట్టారు.త్వరలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ కూడా రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. తెలంగాణలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డిని ఓడించి తీరతానని, రాహుల్ గాంధీ కూడా ఆయనను కాపాడలేరని శపథం చేశారు. తెలంగాణ ప్రజలకన్నా బీహార్ ప్రజల డీఎన్ఏ నాసిరకమని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. బీహారీలను అవమానించినందుకు రేవంత్ రెడ్డి మూల్యం చెల్లించుకోకతప్పదని ప్రశాంత్ కిశోర్ అన్నారు.

# ప్రచారం.. వారమే!




రాత పూర్వక అనుమతి లేకుండా లౌడ్ స్పీకర్లు వాడొద్దు..అదీ నిర్ణీత సమయం వరకే అనుమతి ఉంటుందని పేర్కొంది.

సమావేశాలు, ర్యాలీల నిర్వహణలో ఆయా ప్రదేశాలకు అనుమతి కూడా తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుందని తెలిపింది.

అభ్యర్థులు ఉపయోగించే వాహనాల వివరాలు ముందుగానే కలెక్టర్లు, ఎన్నికల అధికారికి తెలియజేయాల్సిఉంటుంది. ప్రచారానికి ఉపయోగించే కరపత్రాలు, పోస్టర్లు మొదలైన వాటి ముద్రణపైనా ఆంక్షలున్నాయని, వీటి ముద్రణదారుల వివరాలు, అడ్రస్ వంటివి తప్పకుండా వాటిపై పేర్కొనాలని తెలిపింది.

ప్రచారం నిర్వహించేటప్పుడు నైతికతకు ప్రాధాన్యతనిస్తూ, స్నేహపూర్వక పోటీ వాతావరణాన్ని దెబ్బతీసేలా అభ్యర్థులు వ్యవహరించొద్దని సూచించింది.

ఎన్నికల సమయంలో ఎలాంటి అనైతిక కార్యకలాపాలకు తావు లేకుండా అభ్యర్థులు, ఏజెంట్లు, కార్యకర్తలు వ్యవహరించాలని పేర్కొంది.

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎన్నికల ప్రక్రియ ఆగిపోవచ్చు. ఓటర్లకు ఏ రకంగానూ లంచం ఇచ్చేందుకు, అనుచిత ప్రవర్తనతో ఓటర్లను బెదిరించడం, భయపెట్టడం, దొంగ ఓట్లను ప్రోత్సహించేలా వ్యవహరించొద్దని ఎస్ఈసీ స్పష్టం చేసింది.

ప్రత్యక్షంగా, పరోక్షంగా ఏదైనా వాహనంలో పోలింగ్ కేంద్రానికి ఓటర్లను తీసుకెళ్లేందుకు ప్రయత్నించొద్దు.

ఎస్ఈసీ విధించిన అభ్యర్థుల వ్యయ పరిమితి మాత్రం పూర్వకాలం నాటిదే కొనసాగుతోంది. జెడ్పీటీసీగా పోటీచేసే వారి వ్యయ పరిమితి రూ.4లక్షలుగా ఉంది.

మొదటిపేజీ తరువాయి

సమయమే కేటాయించారు. ఈ కాలంలో వారు ఓటర్లకు అవగాహన కల్పన, ఎన్నికల ప్రచారానికి, కార్యకర్తలు, ఏజెంట్లకు శిక్షణ ఇచ్చేందుకు ఉపయోగించుకోవచ్చు. అయితే పోలింగ్ ముగియడానికి నిర్ణయించిన సమయానికి 48 గంటల ముందు ఎలాంటి ప్రచారం నిర్వహించడానికి అవకాశం లేదని రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది.

**విద్వేష భావాలు రెచ్చగొడితే అంతే...**

ఎన్నికల లబ్ధి కోసం అభ్యర్థి లేదా అతడి అనుమతితో ఏజెంట్, ఇతరులు మతం, జాతి, కులం, వర్గం లేదా భాషా ప్రాతిపదికన ప్రజల మధ్య విభేదాల సృష్టి, వ్యక్తుల మధ్య విద్వేష పూరిత భావాలు లేదా దేశంలోని వివిధ తరగతుల మధ్య విద్వేష భావాలు రెచ్చగొట్టడం వంటి వాటిని కూడా అవినీతి చర్యగానే పరిగణిస్తామని ఎస్ఈసీ స్పష్టం చేసింది. విద్వేషాలతో రెచ్చగొట్టిన వారు ఒకవేళ గెలిచినా సభ్యత్వం రద్దయ్యే పరిస్థితి ఎదురవుతుంది. ఎన్నికల నేరంగా పరిగణిస్తే మూడేళ్ల వరకు పొడిగించే జైలుశిక్ష, జరిమానా రెండూ విధిస్తారు.

**ఏదో ఒక నామినేషనే ఉంచుకోవాలి**

ఆయా ప్రాదేశిక నియోజకవర్గాల్లో అభ్యర్థులు ఒకటి కంటే ఎక్కువ నామినేషన్లు వేసి ఉంటే, అందులో ఏదో ఒకటి ఎంచుకొని మిగిలిన వాటిని ఉపసంహరించుకోవాల్సి ఉంటుంది. లేనిపక్షంలో అభ్యర్థులు సమర్పించిన అన్ని నామినేషన్లు తిరస్కరణకు గురై ఎక్కడి నుంచైనా పోటీకి అనర్హులుగా మిగిలిపోతారు. ఉదాహరణకు రెండు చోట్ల ఎంపీటీసీగా లేదా రెండు చోట్ల జెడ్పీటీసీగా నామినేషన్లు వేసి విత్ డ్రా చేసుకోకపోతే అనర్హులు అవుతారు. ఒక చోట ఎంపీటీసీగా, మరో చోట జెడ్పీటీసీగా పోటీ చేసినా, ఆ నామినేషన్లు చెల్లుబాటు అవుతాయి.

## ఇక మాట్లాడుకోవడాలు లేవు...

# లొంగిపోవడమే!



**ఖమ్మం,అక్టోబర్ 4 (ప్రజాస్వరం):**

మావోయిస్టులతో చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా కరాఖండిగా తేల్చి చెప్పారు. ఆయుధాలు వీడి లొంగిపోవడం లేదా భద్రతా బలగాల కూంబింగ్ ఆపరేషన్లను ఎదుర్కోవడం మినహా వారికి మరో మార్గం లేదని స్పష్టం చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ పర్యటనలో ఉన్న ఆయన శనివారం ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా తుడిచిపెట్టేందుకు 2026 మార్చి 31వ తేదీని డెడ్‌లైన్‌గా నిర్ణయించినట్లు ఆయన ప్రకటించారు.

దసరా ఉత్సవాల్లో పాల్గొనేందుకు బస్తర్ వచ్చిన అమిత్ షా, జగదల్‌పూర్‌లో జరిగిన ఒక సభలో మాట్లాడారు. ఇటీవల మావోయిస్టులు చర్చలకు సిద్ధమంటూ కరపత్రాలు విడుదల చేసిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "దేశంలోనే అత్యుత్తమ పునరావాస విధానం అమలులో ఉంది. గత పదేళ్లలో ఛత్తీస్‌గఢ్ అభివృద్ధి కోసం దాదాపు 5 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేశాం. చర్చల్లో మాట్లాడుకోవాల్సింది ఇంకేం మిగిలుంది?" అని అమిత్ షా ప్రశ్నించారు.

దారి తప్పిన మావోయిస్టులను తిరిగి జనజీవన స్రవంతిలోకి రప్పించేందుకు గ్రామస్తులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇప్పటికే 4.40 లక్షల కోట్ల రూపాయలు విడుదల చేశామని, దీని ఫలితంగా కొత్త పరిశ్రమలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు ఏర్పాటయ్యాయని వివరించారు. నక్సల్ హింస బాధితుల కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 15,000 ఇళ్లను కేటాయించినట్లు తెలిపారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు సత్ఫలితాలనిస్తున్నాయని అమిత్ షా పేర్కొన్నారు. గడిచిన నెలలోనే 500 మంది మావోయిస్టులు లొంగిపోయారని వెల్లడించారు. ఏదైనా గ్రామం నక్సల్ రహితంగా మారితే, దాని అభివృద్ధికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం తక్షణమే కోటి రూపాయలు విడుదల చేస్తుందని హామీ ఇచ్చారు. అధికారిక లెక్కల ప్రకారం, గత 13 నెలల్లో భద్రతా బలగాలు జరిపిన ఆపరేషన్లలో 305 మంది మావోయిస్టులు హతమవగా, 1,177 మంది అరెస్ట్ అయ్యారు. మొత్తం 985 మంది లొంగిపోయారు. ఒక్క బీజాపూర్ జిల్లాలోనే ఈ ఏడాది 410 మంది మావోయిస్టులు లొంగిపోగా, వారిలో కీలక నేతలు కూడా ఉన్నారు.

# అమెరికాలో హైదరాబాద్ విద్యార్థి కాల్చివేత...

- అమెరికాలోని డల్లాస్‌లో తెలుగు విద్యార్థి దారుణ హత్య
- దుండగుల కాల్పుల్లో పోలే చంద్రశేఖర్ అనే యువకుడు మృతి
- మృతుడు హైదరాబాద్ ఎల్బీనగర్‌కు చెందిన దళిత విద్యార్థి
- బీడీఎస్ తర్వాత ఉన్నత విద్య కోసం అమెరికాకు వెళ్లిన వైనం
- మృతదేహాన్ని త్వరగా తరలించాలని ప్రభుత్వానికి హరీశ్ రావు విజ్ఞప్తి



**ఖమ్మం,అక్టోబర్ 4 (ప్రజాస్వరం):**

ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన హైదరాబాద్‌కు చెందిన ఓ విద్యార్థి అక్కడ దుండగుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషాద ఘటన టెక్సాస్ రాష్ట్రంలోని డల్లాస్‌లో చోటుచేసుకుంది. ఈ సంఘటనపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

వివరాల్లోకి వెళితే... హైదరాబాద్‌లోని ఎల్బీనగర్‌కు చెందిన దళిత యువకుడు పోలే చంద్రశేఖర్, డెంటల్ కోర్సు (బీడీఎస్) పూర్తిచేశాడు. అనంతరం ఉన్నత విద్య అభ్యసించేందుకు అమెరికాలోని డల్లాస్‌కు వెళ్లాడు. అక్కడ శనివారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తి జరిపిన కాల్పుల్లో చంద్రశేఖర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ వార్త తెలియగానే అతని కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.ఈ ఘటనపై హరీశ్ రావు స్పందిస్తూ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. చంద్రశేఖర్ కుటుంబాన్ని పరామర్శించారు. "ఉన్నత స్థాయిలో ఉంటాడనుకున్న కొడుకు ఇక లేడన్న విషయం తెలిసి తల్లిదండ్రులు పడుతున్న ఆవేదన చూస్తే గుండె తరుక్కుపోతోంది. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి" అని పేర్కొన్నారు.ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకోవాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. చంద్రశేఖర్ మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వస్థలానికి తరలించేందుకు అవసరమైన అన్ని చర్యలూ చేపట్టాలని బీఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఆయన తెలిపారు. ఉన్నత భవిష్యత్తు కోసం అగ్రరాజ్యం వెళ్లిన యువకుడు ఇలా అర్థాంతరంగా ప్రాణాలు కోల్పోవడం తెలుగు సమాజాన్ని తీవ్రంగా కలచివేసింది.

# విండీస్‌పై టీమిండియా ఘన విజయం..

మొదటిపేజీ తరువాయి

శుభ్‌మన్ గిల్ సేన.. కరేబియన్ జట్టును ఏ దశలోనూ కోలుకోనీయలేదు.

**భారత్ ఆల్ రౌండ్ షో..**

ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి ముందుగా బౌలింగ్ చేసిన భారత్, అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. భారత బౌలర్ల ధాటికి వెస్టిండీస్ తమ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 162 పరుగులకే కుప్పకూలింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా, పరుగుల వరద పారించింది. కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా అద్భుత సెంచరీలతో కదం తొక్కగా, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ హాఫ్ సెంచరీతో రాణించాడు. దీంతో భారత్ 5 వికెట్ల నష్టానికి 448 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. తొలి ఇన్నింగ్స్‌లోనే 286 పరుగుల భారీ ఆధిక్యాన్ని సంపాదించింది.

రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన వెస్టిండీస్ బ్యాటర్ల కథ మళ్లీ మొదటికే వచ్చింది. భారత బౌలర్ల పదునైన బంతులకు సమాధానం చెప్పలేక చేతులెత్తేశారు. వరుసగా వికెట్లు కోల్పోయి కేవలం 146 పరుగులకే ఆలౌట్ అయ్యారు. దీంతో భారత్ ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో సునాయాసంగా విజయం సాధించింది.

విండీస్ ను రెండో ఇన్నింగ్స్ లో చుట్టేయడంలో స్పిన్నర్ రవీంద్ర జడేజా, పేసర్ మహమ్మద్ సిరాజ్ కీలక పాత్ర పోషించారు. సిరాజ్ 31 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టగా, జడేజా 54 పరుగులకు 4 వికెట్లు తీసి విండీస్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో మొత్తంగా 7 వికెట్లు పడగొట్టిన సిరాజ్, తన అద్భుత ఫామ్‌ను కొనసాగించాడు.

ఈ గెలుపుతో రెండు టెస్టుల సిరీస్‌లో భారత్ 10 ఆధిక్యంలో నిలిచింది. ఇరు జట్ల మధ్య రెండో, చివరి టెస్ట్ మ్యాచ్ అక్టోబర్ 10 నుంచి ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరగనుంది.




# జానజాగృతి కీలక అడుగులు

**ఖమ్మం,అక్టోబర్ 4 (ప్రజాస్వరం):**



భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నుంచి సస్పెన్షన్‌కు గురైన కొన్ని వారాలకే ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కార్యకలాపాలను ముమ్మరం చేశారు. తెలంగాణ ఉద్యమ కాలంలో తాను స్థాపించిన తెలంగాణ జాగృతి సంస్థను పునరుత్తేజపరిచే దిశగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని సంస్థ రాష్ట్ర కమిటీకి నూతన సభ్యులను నియమించినట్లు వెల్లడించారు.

ఈ నియామకాల్లో సామాజిక న్యాయానికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు కవిత తెలిపారు. కొత్తగా ప్రకటించిన రాష్ట్ర కార్యవర్గంలోని 80 శాతానికి పైగా పదవులను బడుగు, బలహీన వర్గాల వారికి కేటాయించినట్లు స్పష్టం చేశారు. తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్టీ వర్గానికి చెందిన సీనియర్ నేత లకావత్ రూప్ సింగ్‌ను నియమించడం ఈ కోవలో కీలక పరిణామంగా భావిస్తున్నారు.

సీనియర్ నేత హరీశ్ రావుతో పాటు మరి కొందరిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో కవితను బీఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఆమె భవిష్యత్ రాజకీయ ప్రణాళికలపై పలు ఊహాగానాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో ఆమె తన సొంత సంస్థ అయిన జాగృతిని బలోపేతం చేయడంపై దృష్టి సారించడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

**రాష్ట్రవ్యాప్త పర్యటనకు ప్రణాళిక**

త్వరలోనే తాను రాష్ట్రవ్యాప్తంగా పర్యటించనున్నట్లు కూడా కవిత తన ప్రకటనలో తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా జిల్లాల్లోని మేధావులు, కవులు, కళాకారులు, సామాజిక కార్యకర్తలతో సమావేశమై వారి అభిప్రాయాలను, సూచనలను స్వీకరించనున్నట్లు వివరించారు. ప్రజల నుంచి వచ్చిన సలహాల ఆధారంగా కమిటీ మూడో, ఆఖరి దశ నియామకాలు ఉంటాయని పేర్కొన్నారు.

అదేవిధంగా, మహిళా జాగృతి జిల్లా అధ్యక్షుల నియామకాలను కూడా కవిత పూర్తి చేశారు. యాదాద్రి భువనగిరికి పిట్టల శ్యామల, పెద్దపల్లికి హారిక రావు, హనుమకొండకు మంజుల రావు, వరంగల్‌కు నూకల రాణి, కరీంనగర్‌కు అంకం శివరాణి, జగిత్యాలకు దొనకొండ సుజాత, రంగారెడ్డికి బండారి లావణ్య, నాగర్‌కర్నూల్‌కు చిలుక మంజుల రెడ్డి, మేడ్చల్‌కు తీనేత సంధ్యారెడ్డిని నియమించినట్లు తెలిపారు.

# కోచింగ్ సెంటర్ల వ్యాపారం చూస్తే షాక్ అవ్వాల్సిందే..!

మొదటిపేజీ తరువాయి

అంచనా వేసింది.

కోవిడ్ తర్వాత ఆన్‌లైన్, డిజిటల్ కోచింగ్ విధానం బాగా పెరగడం వల్ల కోచింగ్ కేంద్రాల వ్యాపారం పెరుగుదలకు దోహదపడుతోందని తెలిపింది. వ్యాపార మార్కెట్‌ను మరింత పెంచుకోవడానికి వీలుగా ప్రచారంపై ఏటా రూ. 150 కోట్లకుపైనే కోచింగ్ సెంటర్లు ఖర్చు చేస్తున్నట్లు పేర్కొంది. అయితే దేశంలోని 78 శాతం కోచింగ్ కేంద్రాల్లో కనీస నాణ్యతా ప్రమాణాలు లేవని కేంద్ర విద్యాశాఖ గుర్తించింది. ఆయా కేంద్రాల్లో నిపుణులైన అధ్యాపకులు ఉండట్లేదని..సూక్ష్మబోధన విధానం తప్ప సబ్జెక్టుపై దృష్టి పెట్టడం లేదని కనుగొంది. ఫలితంగా జేఈఈ, నీట్‌లో వివిధ రూపాల్లో ప్రశ్నలు వస్తే విద్యార్థులు సమాధానం ఇవ్వలేకపోతున్నారని అభిప్రాయపడింది.

**విద్యార్థులపై ఒత్తిడి..**

దేశవ్యాప్తంగా ఏటా జేఈఈ మెయిన్‌కు (JEE Main) సుమారు 13 లక్షల మంది, నీట్‌కు 22 లక్షల మంది పోటీ పడుతుండటంతో కోచింగ్ సెంటర్లు రూ. లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నాయన్న విమర్శలు ఉన్నాయి. దీనికితోడు మొత్తం విద్యార్థుల్లో మెరిట్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తూ మిగతా వారికి పెద్దగా నాణ్యత లేని ఫ్యాకల్టీతో కోచింగ్ ఇస్తున్నాయన్న ఆరోపణలు వస్తున్నాయి.

ఈ నేపథ్యంలో పోటీ పరీక్షల్లో ర్యాంకులు రాని విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ లెక్కల ప్రకారం 2013లో 8,423 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోగా 2022 నాటికి ఈ సంఖ్య 13,044కు పెరిగింది. 2025 చివరి నాటికి ఈ సంఖ్య 13 శాతం పెరగొచ్చని అంచనా వేసింది. ర్యాంకుల కోసం కోచింగ్ కేంద్రాలు, తల్లిదండ్రుల ఒత్తిడి, విద్యార్థుల్లో పెరిగిన ఆందోళన, ఒంటరితనం ఆత్మహత్యలకు కారణమని ఎన్‌సీఆర్‌బీ తెలిపింది.

**కట్టడికి కార్యాచరణ మొదలైనా..**

కోచింగ్ సెంటర్ల ఒత్తిడి వల్ల విద్యార్థులకు జరుగుతున్న నష్టాన్ని నివారించాలని నిర్ణయించిన కేంద్ర విద్యాశాఖ.. ఇందుకోసం ఈ ఏడాది మొదట్లో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసింది. కేంద్ర ఉన్నత విద్యా కార్యదర్శి వినీత్ జోషి చైర్మన్‌గా ఉన్న ఈ కమిటీలో సీబీఎస్ఈ చైర్మన్, పాఠశాల ఉన్నత విద్య విభాగాల సంయుక్త కార్యదర్శులు, ఐఐటీ మద్రాస్, తిరుచ్చి, కాన్పూర్ ఎన్ఐటీ, ఐఐటీ, ఎన్‌సీఈఆర్‌టీ ప్రతినిధులు సహా మరి కొందరిని ఇందులో సభ్యులుగా చేర్చింది.

కోచింగ్‌తో పనిలేకుండా విద్యార్థులు పోటీ పరీక్షలకు ఎలా సన్నద్ధమవ్వాలనే కోణంలో పరిశీలించి నివేదిక ఇవ్వడంతోపాటు ప్రైవేటు కోచింగ్ సెంటర్ల ప్రచార, నాణ్యతా ప్రమాణాలను పరిశీలించాలని ఈ కమిటీని కేంద్రం ఆదేశించింది. పాఠశాల విద్యలో లోపాలు, క్రిటికల్ థింకింగ్ విధానాలు, పాఠశాల విద్య నుంచే పోటీ పరీక్షల సన్నద్ధత, కాలేజీల్లో కెరీర్ గైడెన్స్, ఒత్తిడి లేని సిలబస్ తీసుకురావడంపై కమిటీ అధ్యయనం చేయాలని సూచించింది. అయితే ఈ కమిటీ ఇప్పటివరకు సరైన మార్గదర్శకాలను సూచించలేదు.



**ఉన్నత విద్యామండలి సిఫార్సులివి..**

కోచింగ్ కేంద్రాల వల్ల జరిగే నష్టాన్ని కట్టడి చేయడానికి చట్టబద్ధ నియంత్రణ అవసరమని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి ప్రభుత్వానికి ఇటీవల నివేదించారు. ఈ నివేదికలోని పలు సిఫార్సులు ఇవి..

- కోచింగ్ సెంటర్లపై బలమైన నియంత్రణ వ్యవస్థ ఉండాలి.
- శిక్షణా కేంద్రాలకు గుర్తింపును తప్పనిసరి చేయాలి.
- డేటా ప్రైవసీ చట్టాల పరిధిలోకి వాటిని తేవాలి.
- ఆయా సెంటర్లపై ఫీజుల నియంత్రణ ఉండాలి. విదేశీ విద్యా కన్సల్టెంట్లు, ఆన్‌లైన్ విద్యా వేదికలు, సాఫ్ట్‌వేర్, టెక్నాలజీ ప్రొవైడర్లు నియంత్రణ పరిధిలో ఉండాలి.
- ఉన్నత విద్యా మండలి వద్ద కోచింగ్ కేంద్రాలు అనుమతి పొందేలా ఉండాలి. ఆయా కేంద్రాలను పర్యవేక్షించి ఏటా నాణ్యతను అధికారికంగా నిర్ణయించాలి.
- ఉన్నత విద్యలో తృతీయ పక్షం జోక్యం వల్ల నాణ్యత దెబ్బతింటోంది.
- ఆన్‌లైన్ వేదికలు, సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ అందిస్తున్న కోచింగ్ పారదర్శకంగా ఉండట్లేదు. గుర్తింపు లేని కోర్సులు, అర్హత లేని బోధకులు, పాత సిలబస్ వల్ల విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయి. కోచింగ్ కేంద్రాలు లాభాలే తప్ప నాణ్యత పట్టించుకోవడం లేదు. అకడమిక్ పాఠాలతో ఒత్తిడి లేకుండానే విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు.

## మంథని బిజెపి మోర్చా అధ్యక్షుల నియామకం



**మంథని/పెద్దపల్లి,అక్టోబర్04(ప్రజా స్వరం):**
పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని వివిధ కమిటీల మోర్చా అధ్యక్షుల నియామక పత్రాలను బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు మంథని నియోజకవర్గ ఇన్చార్జి చంద్రుపట్ల సునీల్ రెడ్డి శనివారం అందజేశారు.బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులుగా ఎలుక సదానందం,యువ మోర్చా మండల అధ్యక్షులుగా తోటపల్లి లక్ష్మణ్,మహిళా మోర్చా మండల అధ్యక్షురాలుగా బోసేల్లి మౌనిక,ఓబిసి మోర్చా అధ్యక్షులుగా రేపాక శంకర్,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులుగా కారెంగల రాజశేఖర్,ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులుగా సేనవేన సునీల్,మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులుగా ఎండి చాంద్ పాషాలను నియమిస్తూ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి,జిల్లా మాజీ అధ్యక్షుడు మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు మంథని మండల బిజెపి అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్ నియామక ఉత్తర్వులను జారీ చేశారు.మోర్చా కమిటీల అధ్యక్షులు ఎటువంటి స్వార్థం లేకుండా ప్రతి గ్రామంలో ప్రతి బూత్ లో బిజెపి పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నూతన డీజీపీ ని కలిసిన పెద్దపల్లి ఎమ్మెల్యే



**పెద్దపల్లి,అక్టోబర్04(ప్రజా స్వరం):**
హైదరాబాద్ లోని డీజీపీ కార్యాలయంలో నూతనంగా డీజీపీ గా నియమితులైన శివదర్ రెడ్డి ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఖాళీగా ఉన్న గణితం, బయో సైన్స్ పోస్టులు భర్తీ చేయాలంటూ డిమాండ్



- **దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్)**

**దౌల్తాబాద్, అక్టోబర్ 04 (ప్రజాస్వరం):**
రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామంటూ పత్రిక ప్రకటనలకే పరిమితమవుతుండటం దురదృష్టకరమని దళిత బహుజన ఫ్రంట్ నాయకులు సాయిలు ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని తిరుమలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితం, బయో సైన్స్ ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.శనివారం స్థానిక మండల విద్యా అధికారి గజ్జల కనకరాజుకు డీబీఎఫ్ నాయకులు నీతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ, ఇటీవల బయో సైన్స్ ఉపాధ్యాయుడు పదవీ విరమణ చేయడంతో ఆ పోస్టు ఖాళీగా ఉందని తెలిపారు. వచ్చే మార్చిలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్న తరుణంలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టకపోవడం పేద విద్యార్థుల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆయన హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ తక్షణం స్పందించి ఖాళీగా ఉన్న గణితం, బయో సైన్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లాలు, లింగం, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శ



**ముత్తారం/పెద్దపల్లి,అక్టోబర్04(ప్రజా స్వరం):**
ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన భైరి రాజమల్లు అనారోగ్యంతో శనివారం మరణించగా వారి పార్థివ దేహానికి ముత్తారం కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించి ప్రగాఢ సంతాపం తెలిపారు.వీరిలో ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,కమాన్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆకోజ్ అశోక్,భైరి రాజు,మారుపాక మధుకర్,దొంగల గట్టయ్య తదితరులు ఉన్నారు.

# రాబోవు కాలమంతా... బడుగులు, బహుజనులదే రాజ్యాం

- **42 శాతం రిజర్వేషన్ జాగృతితోనే సాధ్యపడింది రాష్ట్రంలో... బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల ఐక్యత అవసరం జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్**



**గజ్వేల్ ఆగస్టు 04 ( ప్రజాస్వరం) :**
రాబోవు కాలమంతా బడుగులు, బహుజనులదే రాజ్యమని, అలాగే రాష్ట్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల ఐక్యత ఎంతో అవసరమని రాష్ట్ర జాగృతి ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియామకం పొందిన అనంతరం కల్వకుంట్ల కవితను కలిసి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 60 శాతం ఉన్న బీసీల్లో ఐక్యత లోపించిన కారణంగానే రాజ్యాధికారానికి దూరం అవుతుండగా, వారిని చైతన్యం చేస్తూ సంఘటిత పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు సత్తా చాటాలని, ఇందుకు జాగృతి సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. ముఖ్యంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కుతుండడాన్ని కొన్ని పార్టీలు జీర్ణించుకోలేకపోతుండగా, అన్ని పార్టీల్లోని బడుగు బలహీన వర్గాలు అధిష్టానాలను ఒప్పించేందుకు కృషి కోరారు. అయితే కామారెడ్డి డిక్లరేషన్ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని, కోర్టులో అడ్డుకోవాలని చూస్తున్న వారికి తగిన రీతిలో జవాబు చెప్పాలని తెలిపారు. కొన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలవుతుండగా, తెలంగాణ రాష్ట్రంలో మాత్రం అందుకు భిన్నంగా కొన్ని పార్టీలు వ్యవహరిస్తూ తమ అనుచరులను కోర్టులో కేసులు వేయించినట్లు గుర్తు చేశారు. కాగా తమకు న్యాయస్థానాలపై పూర్తి నమ్మకం ఉందని స్పష్టం చేస్తూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి జాగృతిని పటిష్టం చేసి సత్తా చాటుతామని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల పక్షాన పోరాటం చేస్తున్న కవితకు అన్ని వర్గాల నుండి సంపూర్ణ మద్దతు వస్తుండగా, రాష్ట్రంలో జాగృతి, కాంగ్రెస్, బిజెపి మినహా ఇతర పార్టీలు అంతర్ధానం అవుతాయని వివరించారు.

# దౌల్తాబాద్ లో ఉప్పలమ్మ అమ్మవారి చండీ యాగం

- **రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషనర్ బక్కి వెంకటయ్య**

**దౌల్తాబాద్, అక్టోబర్ 04 (ప్రజా స్వరం):**
మండల కేంద్రమైన దౌల్తాబాద్ లోని బిఆర్ఎస్ నాయకుడు వంచ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉప్పలమ్మ అమ్మవారి పూజా చండీ యాగం శనివారం ఘనంగా నిర్వహించబడింది. సంపూర్ణ శ్రద్ధతో చేపట్టగా, ఆధ్యాత్మిక వాతావరణంలో కార్యక్రమం వైభవంగా సాగింది. అమ్మవారి సేవకు పలువురుని ఆహ్వానించిన విషయం తెలిసిందే భాగంగానే ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్తి వెంకటయ్య, అమ్మవారిని దర్శించుకుని, యాగంలో పాల్గొన్నారు.
భక్తి వెంకటయ్య మాట్లాడుతూ
> "ఉప్పలమ్మ అమ్మవారు అనేది ఆధ్యాత్మిక శక్తికి ప్రతీక. భక్తి, విశ్వాసం కలిసిన చోటే సమాజం శ్రేయస్సు, శాంతి నెలకొంటాయి. ఈ యాగం ద్వారా ప్రజల్లో సానుకూలత, సత్సంకల్పాలు పెంపొందడం సంతోషకరం. ఈ ప్రాంత ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని తెలిపారు.
ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ
> "దౌల్తాబాద్ ప్రాంతం సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలను సజీవంగా నిలబెడుతుంది. ఇలాంటి యాగాలు యువతలో సాంప్రదాయాలకు గౌరవం పెంచుతాయి" అని అన్నారు.
ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే దివంగత సోలిపేట రామలింగారెడ్డి తనయుడు సోలిపేట సతీష్ రెడ్డి, ఒంటరి ప్రతాపరెడ్డి మండల అధ్యక్షులు సయ్యద్ రహిమోదిన్ , సర్పంచులు, మహిళా నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. యాగశాలలో వేదమంత్రాలతో గంభీర వాతావరణం నెలకొంది. పూజ అనంతరం అన్నప్రసాదం పంపిణీ చేయబడింది.



# మంథని పేరును మంటగలిపిన మంథని ఎమ్మెల్యే






- **బాకీపడ్డ హామీలపై ఇంటింటికి అవగాహన కల్పించాలే**
- **420హామీలిచ్చిన దుద్దిళ్ల గురించి సమాజానికి చెప్పాలే**
- **కాంగ్రెస్ పార్టీని నమ్మితే చీకటే తప్ప వెలుగులు ఉండవు**
- **అధికారం కోసం కాదు ప్రజల కోసమే పోరాటం చేస్తం**
- **మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మంథని/పెద్దపల్లి,అక్టోబర్04(ప్రజా స్వరం):**
దేశంలో మంత్రపురిగా చదువులు వేదాలకు నిలయంగా పేరుగాంచిన మంథని పేరు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ మంటగలుపుతున్నాడని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు.శనివారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆనాడు అధికారం కోసం అనేక హామీలు ఇచ్చి ఒక్కటి నెరవేర్చకుండా మోసం చేసిందన్నారు.ఆరు గ్యారెంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 22నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు అమలు చేయలేదని,ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ మోసాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లడానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ బాకీకార్డు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డును గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను అప్రమత్తం,చైతన్యం చేస్తూ ఇచ్చిన హామీలు అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడిగేందుకు రావాలని కాంగ్రెస్ నాయకులను నిలదీసేలా ప్రజలకు అవగాహణ కల్పించాలన్నారు.అయితే నిత్యం బీఆర్ఎస్ పార్టీపై తనలాంటి బీద బిడ్డపై విషం కక్కే మీడియా సంస్థలు సైతం 420హామీలకు రూపకల్పన చేసిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ నీతిని సమాజానికి చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు.420హామీలు రాసిన దుద్దిళ్ల శ్రీధర్ చదువుకున్న వ్యక్తిగా రాజకీయ కుటుంబంలో పుట్టిన వాడిలా చలామణి అవుతున్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు.22నెలల కాంగ్రెస్ పార్టీ పాలనలో అక్కా చెల్లెలకు ఒక్కొక్కరికి 55వేలు,వృద్ధులు వితంతులు,బీడి కార్మికులకు 44వేలు,దివ్యాంగులకు 44వేలు ,ఆడబిడ్డలకు తులం బంగారం,చిన్నారులు కళాశాలకు వెళ్లే స్కూటీలు,ఫీజురియింబర్స్ మెంట్ కింద వివిధ సంస్థలకు 8వేల కోట్లు బాకీ ఉన్నట్లు ఆయన తెలిపారు.అలాగే రైతు భరోసా కింద ఒక్కో రైతుకు 76వేలు,రుణమాఫీ 80శాతం కూడ పూర్తి చేయకుండా అనేక మంది రైతులకు రెండు లక్షల చొప్పున బాకీ ఉందన్నారు.రైతు కూలీలకు 24వేలు,నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు,నిరుద్యోగ భృతి కింద 88వేలు,విద్యాభరోసా కార్డు ఇస్తమని చెప్పిన ప్రభుత్వం ఒక్కొక్కరికి 5లక్షలు,ఉచిత బస్సుతో మోసపోయిన ఆటో అన్నలకు రెండేళ్లలో 24వేలు బాకీ ఉన్నట్లు వివరించారు.200యూనీట్లు ఫ్రీ అని చెప్పినా ఎక్కడా అది అమలు కావడం లేదని ,ఇల్లు లేని నిరుపేదకు ఇండ్లు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఒక్క ఇల్లుకట్టించలేదన్నారు. ఉద్యమకారులను మభ్యపెట్టి 250చదరపు గజాల ఇంటి స్థలం 5లక్షలు ఇస్తమని మోసం చేశారని,రాజీవ్ యువకిరణాల పేరు నాలుగు సార్లు దరఖాస్తులు తీసుకుని దాని ఊసే ఎత్తడం లేదన్నారు.ఇలా హామీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్‌ను ఉపేక్షించుకుంటూ పోతే వాళ్ల మోసాలకు హద్దులు ఉండవని ఆయన స్పష్టం చేశారు.బీఆర్ఎస్ పార్టీ ఒక్కటే కాదు ప్రజాస్వామ్యం తెలిసిన వాళ్లు ఓట్లు వస్తే నోట్ల సంచులు,పథకాలను చూపి వాటిని అమలు చేయకుండా మోసం చేసే వాళ్ల గురించి సమాజానికి తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు.కాంగ్రెస్‌ను నమ్మితే చీకటే తప్ప వెలుగులు ఉండవని,78ఏండ్లలో 50ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ఇప్పటికి చీకట్లోనే ఉంచిందన్నారు. దేశం నుంచి మొదలై రాష్ట్రం గ్రామం వరకు కాంగ్రెస్ అనాదిగా మోసం చేస్తూనే వస్తుందన్నారు.ఈసారి ఎమ్మెల్యే కుటుంబం మంథని నియోజకవర్గాన్నే కాకుండా యావత్ తెలంగాణ రాష్ట్రాన్ని మోసం చేసిందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు.మంథని పేరును మంట గలుపుతున్న మంథని ఎమ్మెల్యేకు ఎన్ని అవార్డులు,వరల్డ్ రికార్డులు ఇచ్చిన తక్కువేనని ,ఇంత జరుగుతున్నా మంథని ఎమ్మెల్యేకు చీమ కుట్టినట్లు కూడా కావడం లేదని,మళ్లీ ఎన్నికలు వస్తే నోట్ల సంచులతో వచ్చి ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకోవచ్చనే ఆలోచన ఉందన్నారు.22నెలల కాలంలో ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బాకీ పడిందని,ఆ విషయాన్ని గడపగడపకు తీసుకెళ్లాలని,మన పోరాటంతో కాంగ్రెస్ పార్టీలో చీకట్లో ఉన్న వాళ్లకు మేలు జరిగే అవకాశం ఉందన్నారు.మనం అధికారం కోసం కాదు ప్రజల కోసమే పని చేస్తున్నామని,అధికారంలో ఉంటే ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడం అధికారంలో లేకపోతే ప్రతిపక్షంలో ఉంటూ ప్రభుత్వం మెడలు వచ్చి పనులు చేయించాలన్నారు.ఆనాడు ఎమ్మెల్యేగా ఉండి కాళేశ్వరం ప్రాజెక్టు రివ్యూ మీటింగ్ పేరుతో పనులు చేయవద్దని చెప్పిన చరిత్ర మంథని ఎమ్మెల్యేదని ఆయన గుర్తు చేశారు.బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఒక్క క్షణం కూడా అలసత్వం చేయకుండా కాంగ్రెస్ బాకీ కార్డును గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలపై నియోజకవర్గ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

# పోటీ చేసే అభ్యర్థులు ఎంసీఎంసీ రూల్స్ ను తప్పక పాటించాలి





- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్..
- ఎం సి ఎం సి సెంటర్ ప్రారంభించిన కలెక్టర్...

మెదక్ అక్టోబర్ 04 (ప్రజా స్వరం)

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎంసిఎంసి (మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ) రూల్స్ ను తప్పక పాటించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారీ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం మెదక్ కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఎంసీఎంసీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎంసీఎంసీ ద్వారా చేపడుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంసి ఎంసి మీడియా కేంద్రంలో రిజిస్టర్లు, పలు రికార్డులను తనిఖీ చేశారు.ఐ డి ఓ సి లో నెలకొల్పిన కంట్రోల్ రూమ్ పరిశీలించారు. కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదులను ఎలా పరిష్కరించాలో అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల సంఘం రూల్స్ ను పాటించాలని, రూల్స్ కు లోబడి అభ్యర్థులు పోటీ చేయాలన్నారు. ఎం సి ఎం సి లో పలు అనుమతులు పొంది తద్వారా ఎన్నికలకు ముందుకెళ్లాలని సూచించారు. ఎం సి ఎం సి లో ప్రకటనలు, మొదలగునవి ఎంసీఎంసీ ద్వారానే అభ్యర్థులు అనుమతి పొందాల్సిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





## శామీర్ పేట
## హనుమాన్ దేవాలయం వద్ద అలయ్ బలయ్



శామీర్ పేట అక్టోబర్ 4(ప్రజాస్వరం)

సీనియర్ ఉద్యమ కారులు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ విజయ దశమి సందర్భంగా శుక్రవారం శామీర్ పేటలోని హనుమాన్ దేవాలయం వద్ద అందరికి అలయ్ బలయ్ ద్వారా దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు దసరా చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకోవటం జరుగుతుందని చెప్పారు. తెలంగాణలో సోదర భావం జరుపుకోవటం, గంగా జమున కల్చర్ ను మరింత బలోపేతం చేయటం మనకు ఎంతో గర్వకారణమని అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు అన్నారు. హనుమాన్ దేవాలయం వద్ద అఫ్జల్ ఖాన్ తో పాటు నాయకులు మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్, మాజీ ఎంపిటిసి విలాసాగరం సుదర్శన్, మైనారిటీ నాయకులు మహ్మద్ ముజీబుద్దీన్, చాంద్ పాషా, నిసార్ అహ్మద్ ఖాన్, మహ్మద్ ఇలియాస్, బాల్ రాజ్, సాయిలు, దూడల నరేష్, పసుపుల నర్సింహా, మేడి భాస్కర్, పవన్ కుమార్ గౌడ్, శివ, సాయి గౌడ్, కుమార్, బోయిని నర్సింగ్, యాదగిరి, తదితరులు అలయ్ బలయ్ ద్వారా దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రమాదం జరిగిన
## వెంటనే స్పందించిన కార్మికులకు కృతజ్ఞతలు



- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజిరెడ్డి.

గోదావరిఖని/పెద్దపల్లి,అక్టోబర్04 (ప్రజా స్వరం):

పెద్దపల్లి జిల్లా రామగుండం టు ఏరియా ఓసిపిత్రీ లో గురువారం జరిగిన ప్రమాదంలో గాయపడిన కార్మికున్ని సమయానికి హైదరాబాద్ ఒమేగా హాస్పిటల్ కు పంపడం వల్ల కొంతవరకు ప్రమాదాన్ని అరికట్టినట్టుగా ఉందని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజిరెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశాడు. ప్రమాద సమయంలో సహకరించిన కార్మికులకి విప్లవాభివందనాలు తెలియజేస్తూ గోదావరిఖని ఏరియా హాస్పిటల్ లో సమయం వృధా చేయకుండా హైదరాబాద్ కు రిఫర్ చేయడం వల్ల ప్రమాద తీవ్రత కాస్త తగ్గిందని,ఆపరేషన్ పూర్తిచేసుకుని చికిత్స పొందుతున్నాడు అంటే దానికి కారణం ఓసిపిత్రీ కార్మికులు మానవతా దృక్పథంతో గాయపడిన కార్మికుడ్ని హాస్పిటల్ పంపించడమేనని అన్నారు.భవిష్యత్తులో ఎవరికి ఇబ్బంది జరిగినా అందరూ సమిష్టి కృషితో ఐక్యత చాటాలని,కాలయాపన చేయకుండా ధైర్యంతో తోటి కార్మికులను కాపాడుకునే విధంగా సహకరించిన కార్మికులకు అభినందనలు తెలియజేశారు.అనంతరం సింగరేణి యాజమాన్యం ఉత్పత్తి ఉత్పాదకత మీదనే కాకుండా సేఫ్టీ మీద ఎక్కువ దృష్టి సారించాలని అన్నారు.పాడైపోయిన మిషనరీలను సరిగ్గా మెయింటెనెన్స్ చేయించాలని,పని ప్రదేశాలలో ఫైర్ మరియు పొగను అరికట్టాలని,కార్మికులకు ఇబ్బంది లేకుండా లైటింగ్ ఉండేటట్టు చూసుకోవాలన్నారు.కార్మికులపై పని భారాన్ని ఒత్తిడిని లేకుండా జాగ్రత్త వహించాలని, సేఫ్టీ పై దృష్టి సారిస్తూ ఉత్పత్తి తీసుకోవాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

# దౌల్తాబాద్ లో ముగిసిన క్రీడలు




దౌల్తాబాద్, అక్టోబర్ 4 (ప్రజాస్వరం)

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని దౌల్తాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన క్రీడా పోటీలు ఘనంగా ముగిశాయి. యువత ఉత్సాహం, ప్రేక్షకుల చప్పట్లు, ఆటగాళ్ల మైదానాన్ని ఉత్సవ వాతావరణంగా మార్చాయి. ఈ క్రీడా వేడుకల్లో భాగంగా జరిగిన దౌల్తాబాద్ ప్రీమియం లీగ్ మూడవ సీజన్ ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. దౌల్తాబాద్ వారియర్స్ జట్టు, దిల్సే దౌల్తాబాద్ జట్టుతో తలపడి అద్భుత పోరాటం కనబరిచింది. మొదటి నుంచీ రెండు జట్లు సమానంగా తలపడగా, చివర్లో చెలరేగిన వారియర్స్ ఆటగాళ్లు అద్భుత ప్రదర్శనతో విజయం సాధించారు. విజేతగా నిలిచిన దౌల్తాబాద్ వారియర్స్ జట్టు క్రీడా స్ఫూర్తితో ఆడుతూ అందరి మనసును గెలుచుకుంది. ఫలితంగా మూడవ సీజన్ కిరీటాన్ని తమ సొంతం చేసుకుంది. తరువాత జరిగిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో నిర్వాహకులు విజేత జట్టుకు ట్రోఫీని అందజేశారు. ప్రేక్షకులు, అభిమానులు హర్షధ్వానాలతో వారియర్స్ జట్టును ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా దౌల్తాబాద్‌కు చెందిన తాజోద్దీన్ గారి జ్ఞాపకార్థంగా, ఆయన పెద్ద కుమారుడు షఫీయోద్దీన్ విజేత జట్టు సభ్యులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ - "విజయదశమి పర్వదినం ధర్మజయానికి సంకేతం. అదే విధంగా ఈ క్రీడా పోటీలు యువతలో క్రీడాస్ఫూర్తి, సహనశీలత, ఐక్యతా భావాలను పెంపొందించాయి" అని తెలిపారు. క్రీడా మైదానం ఆ సాయంత్రం క్రీడాభిమానులతో కళకళలాడింది. ఆటగాళ్ల ఉత్సాహం, ప్రేక్షకుల ప్రోత్సాహం, నిర్వాహకు లు ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేశాయి. దౌల్తాబాద్ క్రీడా చరిత్రలో ఈ సీజన్ ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచింది. మీకు కావాలంటే ఈ వార్తకు ఒక ఆకర్షణీయమైన శీర్షిక (ఉదాహరణకు: "క్రీడా స్ఫూర్తి కిరీటం వారియర్స్‌దే!" లేదా "దౌల్తాబాద్ యువత క్రీడా జ్వాల") కూడా తయారు చేసి ఇస్తానా? ఇది పూర్తిగా తెలుగు పదాలతో, భావప్రధంగా రూపొందించిన వార్తా రూపం

దౌల్తాబాద్‌లో విజయదశమి క్రీడా మహోత్సవం ఘనంగా ముగింపు

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని దౌల్తాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన క్రీడా పోటీలు ఘనంగా ముగిశాయి. యువత ఉత్సాహం, ప్రేక్షకుల చప్పట్లు, ఆటగాళ్ల కృషి కలసి మైదానాన్ని ఉత్సవ వాతావరణంగా మార్చాయి. ఈ క్రీడా వేడుకల్లో భాగంగా జరిగిన దౌల్తాబాద్ ప్రీమియం లీగ్ మూడవ సీజన్ ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. దౌల్తాబాద్ వారియర్స్ జట్టు, దిల్సే దౌల్తాబాద్ జట్టుతో తలపడి అద్భుత పోరాటం కనబరిచింది. మొదటి నుంచీ రెండు జట్లు సమానంగా తలపడగా, చివర్లో చెలరేగిన వారియర్స్ ఆటగాళ్లు అద్భుత ప్రదర్శనతో విజయం సాధించారు. విజేతగా నిలిచిన దౌల్తాబాద్ వారియర్స్ జట్టు క్రీడాస్ఫూర్తితో ఆడుతూ అందరి మనసును గెలుచుకుంది. ఫలితంగా మూడవ సీజన్ కిరీటాన్ని తమ సొంతం చేసుకుంది. తరువాత జరిగిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో నిర్వాహకులు విజేత జట్టుకు ట్రోఫీని అందజేశారు. ప్రేక్షకులు, అభిమానులు హర్షధ్వానాలతో వారియర్స్ జట్టును ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా దౌల్తాబాద్‌కు చెందిన తాజోద్దీన్ గారి జ్ఞాపకార్థంగా, ఆయన పెద్ద కుమారుడు షఫీయోద్దీన్ విజేత జట్టు సభ్యులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ - "విజయదశమి పర్వదినం ధర్మజయానికి సంకేతం. అదే విధంగా ఈ క్రీడా పోటీలు యువతలో క్రీడాస్ఫూర్తి, సహనశీలత, ఐక్యతా భావాలను పెంపొందించాయి" అని తెలిపారు. క్రీడా మైదానం ఆ సాయంత్రం క్రీడాభిమానులతో కళకళలాడింది. ఆటగాళ్ల ఉత్సాహం, ప్రేక్షకుల ప్రోత్సాహం, నిర్వాహకుల ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేశాయి.దౌల్తాబాద్ క్రీడా చరిత్రలో ఈ సీజన్ ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచింది.

# నమ్మి ఓటేసినందుకు నయవంచన చేసిన రేవంత్





- అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిండు
- జిల్లా జడ్పీ స్థానం బీఆర్ఎస్ కైవసం ఖాయం
- ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గ్రామపంచాయతీలు అస్తవ్యస్తం
- కాంగ్రెస్, బీజేపీ నుండి బీఆర్ఎస్ లో చేరికలు....

మెదక్ అక్టోబర్ 04 (ప్రజా స్వరం)

స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీల మోసాలకు విసిగిపోయిన పాపన్నపేట మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో శనివారం బీ అర్ ఎస్ లో చేరారు. బీ అర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో వారికి బీఅర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో మెదక్ జిల్లా జడ్పీ స్థానం బీఆర్ఎస్ కైవసం చేసుకుని, ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని స్థానాల్లో గులాబీ జెండా ఎగురుతుందని అన్నారు. మెదక్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు కైవసం చేసుకుంటామని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి మోసం చేసిందనీ, మరోసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. నమ్మి ఓటేసినందుకు నయవంచన చేసిండు రేవంత్ రెడ్డి అని, కాంగ్రెస్ 22 నెలల పాలనలో రోడ్డు మీద పడని వర్గమే లేవని అన్నారు. విద్యార్థుల నుండి వృద్ధుల దాకా, నిరుద్యోగుల నుండి ప్రభుత్వ ఉద్యోగుల వరకు అందర్నీ కాంగ్రెస్ పార్టీ మోసం అన్నారు. కేసీఆర్ సంక్షేమానికి, అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చి పరిపాలన చేస్తే రేవంత్ రెడ్డి చెత్త విధానాలు, అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని సంక్షోభం లోకి నెట్టుతున్నారని అన్నారు. పాలన గాలికి వదిలి ఢిల్లీకి చక్కర్లు కొట్టడం తప్ప ఏడాదిన్నరగా చేసిన ఒక్క మంచి పని లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గ్రామపంచాయతీలు అస్తవ్యస్తంగా మారాయనీ, అత్యధిక కేంద్ర ప్రభుత్వ అవార్డులు సాధించిన తెలంగాణ గ్రామ పంచాయతీలు నేడు నిధులు లేక విలవిల బోతున్నాయని అన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతిని అటకెక్కించారాని, పారిశుధ్యం పడకేసిందనీ, విష జ్వరాలు ప్రబలుతున్నాయనీ, అయినా ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సోది లేదని అన్నారు. కనీసం కేసీఆర్ ఇచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోసే దిక్కులేదనీ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గట్టి బుద్ధి చెప్పబోతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ ఎన్నికల కోసం కష్టపడి పని చేసి మరింత మంచి ఫలితాలు వచ్చేందుకు కృషి చేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఅర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి, పాపన్నపేట్ మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షులు సోములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ ఏడుపాయల దేవస్థానం చైర్మన్ లు బాల గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచులు సంజీవరెడ్డి శ్రీనాథ్ రావు శ్రీనివాస్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'స్థానిక' ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి రద్దు



- **జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

వికారాబాద్,(ప్రజా స్వరం):జిల్లా లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరుగుతుందని, జెడ్పిటిసి ఎంపీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని , ఫిర్యాదులు ఇచ్చేందుకు ప్రజలు ఎవ్వరు కూడ రావద్దని తెలిపారు.

## ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడించిన ప్రజలు



తాండూరు, అక్టోబర్ 4(ప్రజా స్వరం): వికారాబాద్ జిల్లా పాత తాండూరు పట్టణం పాత తాండూరు తెలుగు గడ్డలో విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్ట్ షాపులు తొలగించాలంటూ మహిళలు యువకులు, కాలనీవాసులు శని వారం ఎక్సైజ్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅడ్డు అదుపు లేకుండా బెల్ట్ దుకాణాల్లో మద్యం విక్రయాలు జరుగుతుండడంతో మందుబాబుల ఆగడాలు శృతిమించుతున్నాయని అన్నారు. మద్యం బెల్టు దుకాణాలు మూసివేయాలని గత రెండు సార్లు బెల్ట్ దుకాణాలను తొలగించాలని ఫిర్యాదు చేసినప్పటికి అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని అన్నారు .సంబంధిత బెల్ట్ దుకాణదారుల వద్ద అధికారులు మామూళ్లు తీసుకొని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇటీవల కాలనికి చెందిన ఒక వ్యక్తి అతిగా మద్యం సేవించడంతో మృతి చెందాడన్నారు. బెల్టు షాపులను వెంటనే తొలగించాలని ఆబ్కారీ పోలీసులకు వినతిపత్రం అందజేశారు. లేదంటే కార్యాలయానికి తాళం వేసి ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు.

## వికారాబాద్ జెడ్పిస్థానాన్ని కైవసం చేసుకుంటుంది



- **వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్**
- **జిల్లాఅధ్యక్షుడు మెతుకు ఆనంద్**

**వికారాబాద్, అక్టోబర్ 4( ప్రజా స్వరం):**

వికారాబాద్ జెడ్పిస్థానాన్ని బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆ పార్టీ జిల్లాఅధ్యక్షుడు మెతుకు ఆనంద్ తెలిపారు. వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నివాసంలో మాజీ ఎమ్మెల్యేలు నరేందర్ రెడ్డి, మహేష్ రెడ్డి,రోహిత్ రెడ్డి లు శని వారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు ఒకరికొకరు జమ్మి పెట్టుకుని విజయ దశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం వికారాబాద్ జిల్లా ప్రస్తుత రాజకీయాలు మరియు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపైన సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా... మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని త్వరలో కలుస్తామని తెలిపారు.

# డీఎస్పీగా విజయాన్ని సాధించిన ఆది దీక్షితకు సీఐ చంద్రశేఖర్ సన్మానం

**దౌల్తాబాద్, అక్టోబర్ 4 (ప్రజా స్వరం):**

గ్రూప్-1 పరీక్షల్లో ప్రతిభ కనబరచి డీఎస్పీ హోదా దక్కించుకున్న దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన ఆది దీక్షితను స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీక్షిత సాధించిన విజయం గ్రామ యువతకు ప్రేరణ. తల్లిదండ్రుల కష్టాన్ని స్ఫూర్తిగా తీసుకుని క్రమశిక్షణతో చదువులో ముందుకు సాగితే ఏ లక్ష్యమైనా సాధ్యమే" అని అన్నారు. అలాగే విద్యార్థులు కష్టపడి చదువుకుంటే ప్రభుత్వ ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయని, దీక్షిత వంటి ప్రతిభావంతుల విజయాలు గ్రామ యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముబారస్పూర్ తాజా మాజీ ఎంపీటీసీ తిరుపతి, మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్, భీమన్నగారి సత్యం తదితరులు పాల్గొని ఆది దీక్షితకు అభినందనలు తెలిపారు.





# అడవి పందులను చట్ట ప్రకారం అంతం చేద్దాం

- **ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు.**

**పరిగి,అక్టోబర్ 4(ప్రజా స్వరం):**

అడవి పందులను చట్ట ప్రకారం అంతం చేద్దామని, రైతులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పంట పొలాలను కాపాడుకోవాలి అని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. పరిగి పట్టణంలోని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో పంట పొలాల చుట్టూ విద్యుత్ ఏర్పాటు చేయవద్దంటూ పరిగి ఎమ్మెల్యే , డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు పత్రికా సమావేశం నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లోకి వచ్చి పంట పొలాలను పాడుచేస్తున్న అడవి పందులను చట్ట ప్రకారం అంతం చేద్దామని అన్నారు. పంట పొలాలను రక్షించేందుకు వేసిన విద్యుత్ కంచె రైతులనే బలి తీసుకుంటుందని, పరిగి నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 6 మంది రైతులు పంటలను రక్షించేందుకు ఏర్పాటు చేసిన కంచెకు బలి అయ్యారని తెలియజేశారు. తమ పంటను రక్షించేందుకు విద్యుత్ కంచె ఏర్పాటు చేసి పక్క పొలం రైతులకు కూడా ప్రాణాలను బలి తీసుకుంటున్నారన్నారు. తమ పంట పొలాలకు కంచెలుగా విద్యుత్ వైర్లు ఏర్పాటు చేసి రైతులను బలి తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. రైతుల పంట పొలాలను పాడు చేసే అడవి పందులు ఉన్న వివరాలను లిఖితపూర్వకంగా రాసి దరఖాస్తు చేసుకుంటే చట్టపరంగా ఏర్పాటు చేసిన (హంటర్) షూటర్ ద్వారా అడవి పందులను అంతం చేస్తున్నారని తెలియజేశారు. రైతులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పంట పొలాలను కాపాడుకోవాలని ఎమ్మెల్యే టి.రామ్మోహన్ తెలియజేశారు. అడవి పందుల బెడద ఉన్న రైతులు మీ గ్రామం యొక్క స్పెషల్ ఆఫీసర్ లేదా పంచాయతీ కార్యదర్శి ద్వారా క్రింద ఉన్న ఫార్మ్ పై సంతకం చేయించి అటవీ శాఖ అధికారులకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలిపారు.





# అక్టోబర్ 6న చలో హైదరాబాద్

**వికారాబాద్(ప్రజా స్వరం):**

వికారాబాద్ జిల్లాలో త్రిబుల్ ఆర్ భూ బాధితులకు న్యాయం చేకూర్చేందుకు అక్టోబర్ 6న చలో హైదరాబాద్ (మైత్రివనం) భూ బాధితులు కలిసి రావాలని వికారాబాద్ సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, జిల్లా కమిటీ సభ్యులు సతీష్ లు కోరారు. బాధితుల గ్రామాలలో పర్యటించి ధర్నాకు కదలి రావాలని రైతులతో ముచ్చటించడం జరిగింది. బాధిత రైతులకు సిపిఎం అండగా ఉంటుంద ని వివరించారు.







# ఘనంగా డిస్టిక్ ప్రీమియర్ లీగ్ ప్రారంభోత్సవ వేడుకలు







**పరిగి,(ప్రజా స్వరం):**

పరిగి పట్టణంలోని మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న డిస్టిక్ ప్రీమియర్ లీగ్ ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు.పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేష్ రెడ్డి , పైలెట్ రోహిత్ రెడ్డి లు వేరువేరుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో కరచాలనం చేసి సన్ రైజర్స్ వర్సెస్ కేకేఆర్ మ్యాచ్ ను వీక్షించడం జరిగింది .కార్యక్రమంలో నాయకులు క్రీడాకారులు పరిగి పట్టణవాసులు పాల్గొన్నారు. కాగాతెలంగాణ ఉద్యమకారులు పరిగి నాయకులు జాక్ రవికుమార్ జన్మదినం సందర్భంగా పరిగి తాండూర్ మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి , పైలెట్ రోహిత్ రెడ్డి , పరిగి నాయకులు యువకులు శుభాకాంక్షలు తెలిపారు.



## హరీష్!రావు!సన్నాయినొక్కులు!నొక్కుతున్నారు//

- టిమ్స్ హాస్పిటల్ పనులపై హరీష్ రావుపై ఆరోపణలు
- సూపర్ స్పెషాలిటీ సౌకర్యాలతో ఆస్పత్రుల నిర్మాణం వేగవంతం
- ఉస్మానియా, ఎంజిఎం ఆస్పత్రులపై కాంగ్రెస్ ప్రత్యేక దృ ష్టి
- జూబ్లీహిల్స్ ప్రజలు బీఆర్ఎస్ నేతలను పట్టించుకోరని ధీమా



**ఖమ్మం,అక్టోబర్ 4 (ప్రజాస్వరం):**

జూబ్లీహిల్స్ ఎన్నికల వాతావరణం దగ్గరపడుతున్న తరుణంలో బీఆర్ఎస్ నేత హరీష్ రావు చర్యలపై ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆదిశ్రీనివాస్ మాట్లాడుతూ.. "పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆస్పత్రులను ఎందుకు నిర్మించలేదో హరీష్ రావు సమాధానం చెప్పాలి. అధికారం పోవడానికి ఏడాది ముందు టిమ్స్ హాస్పిటల్ కోసం టెండర్లు పిలిచారు. కానీ మా ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి వీటిపై ప్రత్యేక దృష్టి సారించడంతో 90 శాతం నిర్మాణ పనులు పూర్తయ్యాయి" అని అన్నారు.కొత్తపేట టిమ్స్ హాస్పిటల్ నిర్మాణం విషయంలో హరీష్ రావు ఆరోపణలు నిజం కాదని ఆయన తేల్చారు. "విదేశాల నుంచి ఆధునిక వైద్య పరికరాలు రావాల్సి ఉండటంతో కొంత సమయం పడుతోంది. కానీ పేరు కోసం హడావుడిగా ప్రారంభం చేయాలని మాకు ఉద్దేశం లేదు. అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, సూపర్ స్పెషాలిటీ సౌకర్యాలతోనే ప్రజలకు అందించబోతున్నాం" అని వివరించారు. "ఉస్మానియా వర్షాల్లో మునిగిపోయినా బీఆర్ఎస్ పట్టించుకోలేదు. కానీ మా సీఎం గోషామహల్‌లో ఆధునిక సౌకర్యాలతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కాంట్రాక్టు సంస్థ ఇప్పటికే పనులు మొదలుపెట్టింది" అని చెప్పారు.అలాగే వరంగల్‌లో ఎంజిఎం ఆస్పత్రి నిర్మాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పర్యవేక్షించినట్లు తెలిపారు. "త్వరలోనే ఆ ఆస్పత్రిని కూడా ప్రారంభించబోతున్నాం. రాజీవ్ ఆరోగ్యశ్రీని మొదలు పెట్టింది కాంగ్రెస్ పార్టీనే. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కోట్లాది రూపాయలను పేదలకు అందిస్తున్నాం" అని గుర్తు చేశారు. "పదేళ్ల పాటు ప్రభుత్వాస్పత్రులను గాలికి వదిలేసి ఇప్పుడు మాకు పాఠాలు చెబుతున్నారు. ఎన్ని కుప్పిగంతులు వేసినా జూబ్లీహిల్స్ ప్రజలు హరీష్ రావు, కేటీఆర్‌లను పట్టించుకోరు" అని వ్యాఖ్యానించారు.

## హరీష్ రావుకు ఓ అరుదైన వ్యాధి

- అబద్దాలనునిస్సంకోచంగా, నిసిగ్గుగా మాట్లాడుతున్నాడు
- టిమ్స్ ను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నాం
- 2014 నుంచి 2023 వరకు మోసపూరిత హామీలే
- ప్రశాంత్ కిషోర్ ప్రిపేయిడ్ రిచార్జ్
- టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి




**ఖమ్మం,అక్టోబర్ 4 (ప్రజాస్వరం):**

మాజీ మంత్రి హరీష్ రావు ఓ అరుదైన వ్యాధితో బాధపడుతున్నాడని టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి విమర్శించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హరీష్ రావు నార్సిసిస్టిక్ పర్సనాలిటీ డిజార్డర్ అనే సమస్యను కలిగి ఉన్నట్లు ఆరోపించారు. ఇది మనుషుల్లో మాత్రమే కనిపించే ఒక అరుదైన డిజార్డర్ (రుగ్మత) అని వివరించారు. ఈ డిజార్డర్ ఉన్నవారు, హరీశ్‌రావులాగా తమకు తామే చాలా గొప్పగా ఊహించుకుంటారని ఎద్దేవా చేశారు. ఈ ప్రపంచాన్ని, ప్రజలను కాపాడుతున్నది తామేనని భావిస్తారని వెల్లడించారు. అవతలి వ్యక్తులు చేసే ప్రతి పనినీ తప్పుగా చూపించే ప్రయత్నం చేస్తారన్నారు. ఏదైనా మంచి జరిగితే, దాన్ని తమ ఖాతాలో వేసుకునేందుకు శతవిధాలా ప్రయత్నించడం ఈ డిజాస్టర్ స్పెషాలిటీ అంటూ వివరించారు. అంతేగాక ఎన్ని అబద్దాలైనా నిస్సంకోచంగా, నిస్సిగ్గుగా మాట్లాడుతారన్నారు. ఈ తరహా నార్సిసిస్టిక్ పర్సనాలిటీ డిజార్డర్ ఉన్న వ్యక్తుల్లో కేసీఆర్ ఒకటో నంబరైతే, హరీశ్ రావు రెండో నంబర్ అంటూ క్లారిటీ ఇచ్చారు.నోటికొచ్చిన అబద్ధాన్ని అందంగా, అందరూ నమ్మేలా చెప్పడంలో గోబెల్స్‌ని మించిన వంచకులు వీరిద్దరని మండిపడ్డారు. ఓవైపు టిమ్స్ హాస్పిటళ్లను అద్భుతంగా తీర్చిదిద్దే పనిలో ప్రభుత్వం ఉంటే.. పబ్లిసిటీ కోసం హరీశ్‌రావు పాకులాడుతున్నాడని విమర్శించారు. 2014 నుంచి 2023 చివరి వరకూ అధికారంలో ఉన్నది వాళ్లేనని వివరించారు. జిల్లాకో నిమ్స్ హాస్పిటల్ కడుతామని 2014 మేనిఫెస్టోలో పెట్టారని, కానీ ఏ జిల్లాలో నిమ్స్ కట్టారో? హరీష్ రావు చూపించాలన్నారు. 2016 ఫిబ్రవరిలో, అప్పటి గవర్నర్ ఈఎస్ఎల్ఎన్ నరసింహన్ గాంధీ హాస్పిటల్‌లో పర్యటించి, ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారని గుర్తు చేశారు. దీంతో హైదరాబాద్ నగరం నలువైపులా 4 సూపర్ స్పెషాలిటీ హాస్పిటళ్లను కేసీఆర్ అప్పటికప్పుడు ప్రకటించారని వివరించారు. మళ్లీ 2020లో కరోనా వచ్చే వరకు కూడా ఆరోగ్యశాఖను, హాస్పిటళ్లను పట్టించుకున్న పాపానపోలేదన్నారు. కోవిడ్ వచ్చాక నగరం చుట్టూ 4 టిమ్స్‌లు అంటూ.. పాత హామీనే కొత్తగా ప్రకటించారన్నారు. గచ్చిబౌలి స్టేడియానికి సంబంధించిన ఓ భవనానికి టిమ్స్ అని బోర్డు తగిలించారని గుర్తు చేశారు. నాలుగు టిమ్స్‌ల్లో ఒక టిమ్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామంటూ జబ్బలు చరుచుకున్నారన్నారు.

కోవిడ్ తగ్గగానే గచ్చిబౌలి టిమ్స్ మూత పడేశారన్నారు. ఇక మిగిలిన 3 టిమ్స్‌ల గురించి 2022 వరకూ అసలు ఊసే లేదన్నారు.ప్రజలతో పాటు గతంలోని ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ ప్రశ్నించడంతో 2022 ఏప్రిల్‌లో అప్పటి ముఖ్యమంత్రి హడావుడిగా శంకుస్థాపన చేశారన్నారు. హాస్పిటళ్ల పేరుతో భూములు బ్యాంకులకు తాకట్టు పెట్టి అడ్డగోలుగా అప్పులు చేశారన్నారు. 2023 చివరి వరకూ అధికారంలో వాళ్లే ఉన్నారన్నారు. 2023లో ఎన్నికలు పూర్తయ్యే నాటికి కనీసం సగం పనులను కూడా పూర్తి చేయలేదన్నారు. కానీ, నిర్మాణ వ్యయం అంచనాలను అడ్డగోలుగా పెంచేసి జేబులు నింపుకున్నారన్నారు.. ఓవైపు అత్యాధునిక వసతులతో టిమ్స్‌లను తీర్చిదిద్దే పనిలో తమ ప్రభుత్వం ఉంటే, హరీశ్‌రావు పబ్లిసిటీ కోసం పాకులాడుతున్నారన్నారు.ఎల్బీనగర్‌కు వెళ్లి ఏదో షో చేసి, నోటికొచ్చిన అబద్ధాలు మాట్లాడారన్నారు. బీఆర్ ఎస్ హయాంలో ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటళ్లకు నెలకు సగటున 57 కోట్లు ఇస్తే, తాము ప్రస్తుతం నెలకు వంద కోట్లు చెల్లిస్తున్నామన్నారు. హాస్పిటళ్ల సంఖ్య పెంచడంతో పాటు ప్రొసీజర్ల సంఖ్య పెంచామన్నారు. రూ.5 లక్షల లిమిట్‌ను రూ.10 లక్షలకు పెంచామన్నారు. గాంధీ, ఉస్మానియా హాస్పిటళ్లకు పునర్వైభవం తీసుకొచ్చే పనిలో తాము ఉంటే, ప్రభుత్వ హాస్పిటళ్లను బదనాం చేస్తూ, శవాల మీద పేలాలు ఏరుకునే పనిలో బీఆర్ఎస్ ఉన్నదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

ప్రశాంత్ కిషోర్ ఒక పొలిటికల్ ప్రిపేయిడ్ రిచార్జ్ లాంటివాడని, ఒక రాజకీయ చోర్ అంటూ సామ ఫైర్ అయ్యారు. ఎంత రిచార్జ్ చేస్తే, అంత టాక్ టైమ్ లాగా ఆయన వ్యవహరిస్తారన్నారు. బీహార్ ప్రజల సంక్షేమం కోసం తన 50 ఏళ్ల రాజకీయ జీవితంలో కనీసం 15 నిమిషాలు కూడా మాట్లాడలేదన్నారు. ఎన్నికల వ్యూహకర్తగా కోట్లు సంపాదించారని, కానీ పార్టీలనుగెలిపించలేకపోయాడని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి, సీన్ ప్రశాంత్ కిషోర్ కు లేదన్నారు.

## ప్రాణం పోయినా అన్యాయం జరగనివ్వ..

మొదటిపేజీ తరువాయి

నిర్లక్ష్యం వహించిందని మంత్రి కోమటి రెడ్డి నాటి కేసీఆర్ ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. తాను ఎంపీగా ఉన్నపుడు రైతులకు అన్యాయం జరగకుండా ధర్నాలో పాల్గొని,ప్రజా ప్రభుత్వం వచ్చి మంత్రి అయిన తర్వాత మార్కెట్ రేట్ ఇప్పించి రైతులను ఒప్పించానని అన్నారు. తాను మంత్రిగా అయిన కొత్తలో 6శాతం భూసేకరణ మాత్రమే అయితే రైతులను ఒప్పించి ఇప్పుడు 98శాతం పైగా పూర్తి చేసామని చెప్పారు.4లేన్ల RRR 2035 నాటికి ట్రాఫిక్ రద్దీ పెరుగుతుందని, భవిష్యత్ అవసరాల దృష్ట్యా 6లేన్లుగా మార్చుకున్నామని తెలిపారు.

సంగారెడ్డి నుండి నర్సాపూర్,తూప్రాన్, గజ్వేల్,జగదేవపూర్ వయా భువనగిరి,చౌటుప్పల్ వరకు 161.518కిలో మీటర్ల నార్త్ పార్ట్ ఉండనుందని అన్నారు. భూసేకరణ కోసం 6వేల కోట్లు ఖర్చు అవుతున్నాయని కేంద్రం,రాష్ట్రం చెరిసగం వాటా ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా 3వేల కోట్లు హడ్కో రుణం తెచ్చామని అన్నారు. ఇప్పటికే పలు మార్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిశామని,ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తాను కేంద్ర ప్రభుత్వ అధికారులతో సమావేశం అయ్యామని పనులు వేగం చేసేలా మాట్లాడామని చెప్పారు. ఉత్తర భాగం అలైన్మెంట్‌లో ఎలాంటి మార్పు ఉండదని,జనవరిలో పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. అందుకు కేంద్రం సహకరించాలని కోరారు.

దక్షిణ భాగం విషయంలో రైతుల అనవసర ఆందోళన చెందొద్దని మంత్రి భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆర్ అండ్ బి మినిస్టర్ అయిన తాను రైతుల అంగీకారంతోనే ముందుకు పోతామని తేల్చిచెప్పారు. "నేను రైతు బిడ్డను..రైతుకు అన్యాయం జరిగితే ఊరుకుంటానా" అంటూ త్వరలోనే ముఖ్యమంత్రి తో మాట్లాడి మంత్రుల కమిటీ వేస్తామని తనను కలిసిన రైతులకు హామీ ఇచ్చారు.

అయితే ఇటీవల పత్రికల్లో,సోషల్ మీడియాలో రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో అసత్య ప్రచారం చేస్తున్నారని రైతులు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదన్నారు.

రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణ,నిర్మాణం కోసం 45వేల కోట్ల వరకు ఖర్చు అవుతుంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కట్టిన,ఇప్పుడు లక్షన్నర కోట్ల విలువ గల ORR ను 7వేల కోట్లకు అమ్ముకున్న బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నదని,చరిత్రలో రోడ్లను అమ్ముకున్న పాపం బిఆర్ఎస్ ది మాత్రమేనని దుయ్యబట్టారు. రోడ్లు అమ్ముకున్న వాళ్లే..




అబద్ధపు ప్రచారాలతో రైతులను గందరగోళానికి గురిచేస్తున్నారనీ, వాళ్ల ట్రాప్ లో పడొద్దని రైతులను కోరారు. వాళ్ళు ఒక్క ఇల్లు కట్టలే,రేషన్ కార్డు ఇయ్యలే,సన్న బియ్యం ఇయ్యలే,ఇంటికి ఉచిత కరెంట్ ఇయ్యలే కానీ లక్షల కోట్లు అప్పులు మాత్రం చేసారని ఎద్దేవా చేశారు.

నితిన్ గడ్కరీ వ్యక్తిగతంగా తనను ఇష్టపడే వ్యక్తని తన పేరు చెప్పి గౌరెల్లి - భద్రాచలం హైవే ,ఎల్బీనగర్ - మల్కాపురం రోడ్డు జీవో ఇచ్చారని గుర్తు చేశారు. హైదరాబాద్ - విజయవాడ హైవే 8లేన్ల నిర్మాణ పనులు వచ్చే ఫిబ్రవరిలో ప్రారంభం అవుతాయని మరోమారు స్పష్టం చేశారు.

రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదనీ,రైతులు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. అలైన్మెంట్ విషయంలో పెద్ద వాళ్ళకు ఒక న్యాయం,పేద వాళ్లకు ఒక న్యాయం ఉండదని అందులో ఎలాంటి అనుమానం అవసరం లేదని తేల్చి చెప్పారు. "నల్లగొండ బిడ్డగా..ఈ గడ్డకు అన్యాయం జరిగితే ఊరుకోను" అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పునరుద్ఘాటించారు.



## ఘనంగా!మాడిశెట్టి!సుదర్శన్!గృ హప్రవేశ ం!

**ఖమ్మం,అక్టోబర్ 4 (ప్రజాస్వరం):**

మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ ఇంద్రనగర్ కాలనీలో టిఆర్ఎస్ సీనియర్ నేత మాడిశెట్టి సుదర్శన్,నూతన గృహప్రవేశం శనివారం ఘనంగా జరిగింది. రాష్ట్ర, స్థానిక ప్రముఖులు, సీనియర్ పాత్రికేయులు, సోషల్ లీడర్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకుడు రేగళ్ల సతీష్ రెడ్డి సుదర్శన్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. టైగర్స్ మిత్రబృందం నాయకులు నంబూరి నాగేందర్, పాపిరెడ్డి, సీతారామరెడ్డి, శ్రీనివాసరావు, కొమురయ్య, రమేష్ తదితరులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. మాడిశెట్టి కుటుంబం అన్ని వర్గాల అతిథులను ఆహ్వానించి ఘనంగా సత్కరించింది.

## స్థాని క!ఎన్ని కల్లో!మాదిగలు!పోటీ!చేయతి!

- జనరల్ స్థానాల్లో కూడా పోటీకు సిద్ధంగా ఉండాలి
- నామినేషన్ డిపాజిట్ ఫీజును మాదిగల ఐక్యవేదిక చెల్లించటం జరుగుతుంది

**ఖమ్మం,అక్టోబర్ 4 (ప్రజాస్వరం):**

చింతకాని మండలంలో అంబేద్కర్ నాగరాజ్ అధ్యక్షతన మాదిగల ఐక్యవేదిక నిర్వహించడం జరిగింది.ఈ ఐక్యవేదిక ముఖ్య ఉద్దేశం. చింతకాని మండలంలోఎస్సీ రిజర్వేషన్ ఉన్న చోట ఎంపిటిసిగా సర్పంచిగా మాదిగలో పోటీ చేయాలని మరియు జనరల్ ఉన్నచోట కూడా పోటీలో నిలబడాలని కోరారు కనీసం ఉప సర్పంచ్ వచ్చేటట్లుగా చూసుకోవాలి గ్రామ స్థాయిలో మండల స్థాయిలో ప్రతి పార్టీలోనూ మాదిగలకు అధ్యక్షతమండల స్థాయి.... పదవులు ఇవ్వాలనిఇప్పుడు ఎక్కడైతేఎస్సీ మాదిగలపోటీ చేస్తున్నారో వారికి నామినేషన్ డిపాజిట్ ఫీజుమాదిగల ఐక్యవేదిక నుంచే కట్టడం జరుగుతుంది.. మండల వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేయటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు..ఈ కార్యక్రమం అనంతరం చింతకాని ఎస్ఐ నూతనంగా బాధ్యతలుస్వీకరించిన వీరేంద్రగారిని.మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామంనుంచి వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## ఎంపీ!వ ద్దిరాజు!అమెరి కాలో!దుండగు ల !కాల్పుల్లో! వి ద్యార్థి !చ ంద్రశేఖర్!మృ తి!చెందడం!తీవ్ర!బాధాకరమన్నారు

**ఖమ్మం,అక్టోబర్ 4 (ప్రజాస్వరం):**

హైదరాబాద్ ఎల్బీనగర్‌కు చెందిన దళిత విద్యార్థి చంద్రశేఖర్ ఉన్నత చదువుల కోసం అమెరికాలోని డల్లాస్ కు ఇటీవల వెళ్లగా, శనివారం తెల్లవారుజామున దుండగులు జరిపిన కాల్పుల్లో మృతి చెందడం తీవ్ర బాధాకరమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.ఉన్నత విద్యనభ్యసించి గొప్పగా స్థిరపడతానుకున్న తమ కుమారుడు ఇక లేడని తెలిసి చంద్రశేఖర్ తల్లిదండ్రులు పడుతున్న ఆవేదన పూడ్చలేనిదని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దివంగత విద్యార్థి చంద్రశేఖర్.తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులకు ఎంపీ రవిచంద్ర తీవ్ర సంతాపం తెలిపారు, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.చంద్రశేఖర్ భౌతికకాయాన్ని వీలైనంత తొందరగా హైదరాబాద్ కు రప్పించేలా వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా ఎంపీ వద్దిరాజు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

## పెరగనున్న బస్ ఛార్జీలు..

- ఆర్డినరీ బస్సుల్లో 3వ స్టాప్ వరకు రూ. 5 పెంపు
- 4స్టాపులతర్వాతఛార్జీరూ. 10 పెంపు
- డీలక్స్, ఏసీ బస్సుల్లో మొదటి స్టాప్ వరకు రూ. 5, రెండో స్టాప్ నుంచి రూ.10 పెంచాలని నిర్ణయం



**ఖమ్మం,అక్టోబర్ 4 (ప్రజాస్వరం):**


తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) బస్సు ఛార్జీలను సవరించనుంది. భాగ్యనగరం పరిధిలో నడిచే ఆర్టీసీ బస్సుల్లో ఛార్జీలను పెంచాలని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. ఆర్డినరీ బస్సుల్లో మొదటి స్టాప్ నుంచి మూడు స్టాపుల వరకు ఛార్జీని రూ. 5, నాలుగు స్టాపుల తర్వాత ఛార్జీని రూ. 10 వరకు పెంచనున్నారు. మెట్రో డీలక్స్, ఈమెట్రో ఏసీ సర్వీసుల్లో మొదటి స్టాప్ వరకు రూ. 5, రెండో స్టాప్ నుంచి రూ.10 వరకు ఛార్జీలను పెంచాలని సంస్థ నిర్ణయించింది. పెరిగిన ధరలు అక్టోబర్ 6వ తేదీ నుంచి అమలులోకి వస్తాయని తెలంగాణ ఆర్టీసీ యాజమాన్యం ప్రకటించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న విషయం విదితమే.

హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల డీజిల్ బస్సుల స్థానంలో రాబోయే రెండేళ్లలో 2,800 ఎలక్ట్రిక్ బస్సులను దశల వారీగా ప్రవేశపెట్టాలని సంస్థ భావిస్తోంది. ఇందుకోసం మరో పది డిపోలను అదనంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం 10 ఛార్జింగ్ స్టేషన్లు అవసరమవుతాయని అధికారులు చెబుతున్నారు. డిపోలు, ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు, వాటి నిర్వహణ కోసం తప్పనిసరి పరిస్థితుల్లో ఛార్జీలను సవరించాల్సి వస్తోందని, ఇందుకు ప్రజలు సహకరించాలని టీజీఎస్ఆర్టీసీ ఒక ప్రకటనలో తెలిపింది.

## నూతనంగా!ప్రారంభించిన!న్యూ!ఫ్రెండ్స్!క్లిని క్! డాక్టర్!జ్యోతి!రెడ్డిని !కల సి !శుభాకాంక్షలు!తెలిపిన! వైసీ పి!జిల్లా,!మండల ,!యువ తనాయకు లు!

**ఖమ్మం,అక్టోబర్ 4 (ప్రజాస్వరం):**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలో శుక్రవారం సింగల్ విండో మాజీ అధ్యక్షుడు బి.దత్తాత్రేయరెడ్డి కుమారుడు డాక్టర్. బి.జ్యోతిరెడ్డి నేతృత్వంలో న్యూ ఫ్రెండ్స్ క్లినిక్ ను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బి. జ్యోతిరెడ్డిని బంగారుపాలెం మండల వైఎస్సార్ సీపీ నాయకులు శనివారం మధ్యాహ్నం కలసి బొకే అందించి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్సిపి యువత యువత ఉపాధ్యక్షులు కొత్తపల్లి మహేంద్ర, మండల యువత అధ్యక్షులు గజేంద్ర నేతృత్వంలో వీరు అనుచరులు కలశారు. డాక్టర్ జ్యోతి రెడ్డి మాట్లాడుతూ, తను పుట్టిన ఊరిలో సేవ చేయాలని క్లినిక్ ను ప్రారంభించానని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో బంగారు పాల్యం మండల యువత అధ్యక్షులు గజేంద్ర, జిల్లా యువత ఉపాధ్యక్షులు మహేంద్ర, వైసీపీ నాయకులు ముభారక్, జగదీశ్,సుధాకర్, మొగిలి కార్తిక్,మోహన్, మునీంద్రా, మొగిలి ప్రేమ్,పార్థసారథి, ఠాగూర్,మురళి, గణేష్, మునిధర్, అయ్యప్ప, మునేష్,కార్తీక్,శరత్, లిఖిత్, కొత్తపల్లి గ్రామస్థులు, వినాయకపురం గ్రామస్థులు, మిట్టూరు గ్రామస్థులు,కలిసి వారిని మర్యాదపూర్వకంగా సన్మానించడం జరిగింది.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999